క్లుప్తంగా

మాంసాహార హోటళ్లకు జరిమానా

పులివెందుల టౌన్ : పట్టణంలోని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మాంసాహార విక్రయ హోటళ్లపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మాంసాహారం విక్రయిస్తున్న మూడు ప్రముఖ హోటళ్లకు రూ.13 వేల జరిమానా విధించారు. కార్యక్రమంలో ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్రారావు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఎంఈఓ–2గా ప్రభుదాస్ బాధ్యతల స్వీకరణ



ఎంఈఓ–2గా బాధ్యతలు చేపడుతున్న ప్రభుదాస్

సింహాద్రిపురం : స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆదివారం ఎంఈఓ–2గా ప్రభుదాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంఈఓ–2గా చేస్తున్న శారద సెలవుపై వెళ్లడంతో బలపనూరు ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పని చేస్తున్న ప్రభుదాస్‌కు ఎంఈఓ–2గా అదనపు బాధ్యతలను అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ–1 ఓబులేసు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ అరవింద్, ఆపరేటర్ నాగసుందరం, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు



వృద్ధులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

లింగాల : మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ వినాయక క్లీనికల్ ల్యాబ్, మదర్ థెరిస్సా క్లీనికల్ ల్యాబ్‌ల సహకారంతో వృద్ధులకు రక్త గ్రూపు నిర్ధారణ, రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రజా సేవకు సరైన వేదిక మానవతా సంస్థ



మాట్లాడుతున్న పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వి.గోపాల్‌రెడ్డి

పులివెందుల టౌన్ : ప్రజా సేవకు సరైన వేదిక మానవత స్వచ్ఛంద సంస్థ అని ఫిజియో థెరిపిస్ట్ రిటైర్డు ఆర్మీ వై.రమణారెడ్డి, పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో ఆదివారం మానవత సంస్థ సెక్రటరీ గంగిరెడ్డి ఆధ్వర్యంలో మానవత నెలవారీ సమావేశం నిర్వహించారు. అనంతరం వై.రమణారెడ్డి మానవత సంస్థకు రూ.10వేల విరాళాన్ని ప్రకటించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ కొండారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ వ్యవసాయాధికారిగా వెంకట కృష్ణారెడ్డి

ముద్దనూరు : మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డికి ఉత్తమ వ్యవసాయాధికారిగా అవార్డు లభించింది. ఆదివారం కడపలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతులమీదుగా ఆయన అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఉత్తమ తహసీల్దారుగా నాగేశ్వరరావు ఎంపిక



కలెక్టర్‌ను నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తహసీల్దార్ నాగేశ్వరరావు

చింతకొమ్మదిన్నె : కడప మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె మండల తహసీల్దారు నాగేశ్వరరావు ప్రజలకు రెవెన్యూ సేవలు అందించడంలో మంచి ప్రతిభ కనపరిచినందుకు కలెక్టరు శ్రీధర్ నుంచి అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

1వతేదీ నుంచి రాజేశ్వరీదేవి ఆలయ వార్షికోత్సవం

కడప కల్చరల్: కడప మున్సిపల్ మైదానంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయ వార్షికోత్సవాలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీధర్ తెలిపారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్ : 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక భాకరాపురంలోని వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ మురళీ నాయక్ ఆధ్వర్యంలో సీఐలు నరసింహులు, రమణలు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓ రామాంజనేయులరెడ్డి, జెఎన్‌టీయూ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు ప్రసాద్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు. ముద్దనూరు రోడ్డులోని అంతర్జాతీయ పశుపరిశోధన కేంద్రం, డీఆర్డీఏ కార్యాలయం, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్‌శాఖ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాల్లో వేడుకలను జరుపుకున్నారు.

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఫుడ్అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ ఎం.మాధవ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్ పాల్‌రెడ్డి మోమోరియల్ పాఠశాలలో హెడ్మాస్టర్ కృష్ణమ్మ జెండాను ఆవిష్కరించారు. అశ్వర్థ జ్యువెలర్స్ అధినేత నారాయణ, లక్ష్మీ శ్రీనివాసా జ్యువెలర్స్ రామ్మోహన్‌లు విద్యా సామగ్రిని విద్యార్థులకు అందించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జెండా వందనం చేశారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, శ్రీ చైతన్య హైస్కూల్, ఉషాకిరణ్ హైస్కూల్, స్వామి వివేకానంద హైస్కూల్, నారాయణ స్కూల్, శ్రీనివాస స్కూల్, సంసిద్ సతీష్‌రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్లోక ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో సిబ్బందితో కలిసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలను నిర్వహించారు. రిపబ్లిక్ డే సందర్భంగా వివిధ క్రీడా పోటీలతోపాటు డ్రాయింగ్, క్రాఫ్ట్ తదితర పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కరస్పాండెంట్లు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, వివిధ నాటకాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కార్యక్రమంలో ఏఓ రవికుమార్, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

వల్లూరులో..



పులివెందులలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



పులివెందులలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ మురళీ నాయక్

వల్లూరు : ఎంపీడీవో కార్యాలయం, ఎంఈవో కార్యాలయం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, స్త్రీ శక్తి భవనం జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. గ్రామ సచివాలయాల్లో జండాను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఈవోపీఆర్డీ శ్రీధర్, ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేత శివకుమార్‌రెడ్డి, ఎంఈవోలు లిల్లెమ్మ, విజయారెడ్డి, ఏపీవో సుధారాణి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగరువేశారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీచేసారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కాసుల అరుణ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తులసీనాగప్రసాద్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జెండాను ఆవిష్కరించారు. శ్రీవివేకానంద ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎం.ఓబులేసు జెండాను ఆవిష్కరించారు. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళీశ్వర్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మంజునాథ్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధీర్ నాయుడు, సంగమేశ్వర పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుబాషిణి, వాసవీ హైస్కూల్ జనార్దన్ గుప్త, ప్రగతి హైస్కూల్ సోమిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు.

వేములలో..

వేముల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ చల్లా గంగాదేవి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఇందిరా రాణి, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల వద్ద జెండాను ఆవిష్కరించారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఆదిమూలపు సాయిశ్రీ జెండా వందనం చేశారు. పట్టణంలోని సాయిపరమేశ్వర డిగ్రీకాలేజిలో ఎన్‌సీసీ పెరేడ్ నిర్వహించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వెంకట్రామిరెడ్డి జెండావందనం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శేషఫణి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. అలాగే మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డు సచివాలయాల్లో ఉద్యోగులు జాతీయ జెండాను ఎగుర వేశారు. తహసీల్దార్ శోభన్‌బాబు, ఎంపీడీవో వెంకటరమణ, ఎంఈఓ శివప్రసాద్, వ్యవసాయ శాఖ శ్రీకాంత్‌రెడ్డి, వారి కార్యాలయాలలో, అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబు, కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో తిమోతి, పశువైద్యశాలలో ఏడీ డాక్టర్ మునెయ్య, ప్రభుత్వ ఆసుపత్రిలో, పట్టణ ఆసుపత్రిలో, చిలంకూరులోని పీహెచ్‌సీలలో ఆయ వైద్యులు జాతీయ పతకాన్ని ఎగుర వేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జాతీయ పతకాన్ని ఎగుర వేశారు. ఆర్టీపీపీ ఇన్చార్జి సీఈ సోమశేఖర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు. ఆర్టీపీపీ ఎస్‌పీఎఫ్ ఆర్ఐ రమేష్, ఆర్టీపీపి విజిలెన్స్ సీఐ నారాయణయాదవ్‌లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నాగర్జునరెడ్డి, ఈఓపీఆర్డీ రహమతులయ్యలు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అలవలపాటి రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డిలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఈశ్వరయ్య, ఎస్ఐ మధుసూదన్‌రావులు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షంషాద్ బాను, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలనరసింహులు జాతీయ జెండాను ఎగురవేశారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఉదయాన్నే జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనురాధ, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాత, వెలుగు కార్యాలయంలో ఏపీఎం బాలస్వామిలు జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటపోటీలు నిర్వహించి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు నాగేశ్వరరావు, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కులాయిబాబు, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి జాతీయ జండా ఎగురవేశారు. పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక సొసైటీ కాలనీలోని మద్రసా ఇఖ్‌రా లిల్ బనాత్ ఆవరణంలో ఎమ్మెల్యే చైతన్య రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కుమ్మరివీధిలోని మద్రసా–ఏ–షమీరియాలో కమలాపురం సీఐ ఎస్‌కే రోషన్ జాతీయ జెండాను ఎగుర వేశారు. కోర్టు ప్రాంగణంలో మెజిస్ట్రేట్ ఎస్.లావణ్య, పోలీస్ స్టేషన్‌లో సీఐ రోషన్, ఎస్ఐ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓపీఆర్డీ కెజియ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివరామిరెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మేరీ, నగర కమిషనర్ పగడాల జగన్నాథ్ జెండా ఎగుర వేశారు. అన్ని పాఠశాలల్లో, సచివాలయాల్లో, ఆర్‌బీకేల్లో హెల్త్ క్లినిక్‌లలో జాతీయ జెండాను ఎగుర వేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

తొండూరులో

తొండూరు : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రామచంద్రుడు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విష్ణుప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పెద్ద ఓబన్న, పశువైద్యశాలలో పశువైద్య డాక్టర్ హుస్సేన్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం వెంకటనారాయణ, అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాను ఎగురవేసి జెండా వందనం చేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



కమలాపురంలో మద్రసా–ఏ–షమీరియాలో జెండాను ఎగుర వేస్తున్న సీఐ రోషన్



పెద్దముడియంలో జెండా వందనం చేస్తున్న ఎంపీడీవో షంషాద్‌బాను



పులివెందులలో జెండా వందనం చేస్తున్న ఫుడ్అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ మాధవ



ఆర్టీపీపీలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఆర్టీపీపీ ఇన్చార్జి సీఈ సోమశేఖర్‌రెడ్డి



ఎర్రగుంట్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న కమిషనర్ శేషఫణి



లింగాలలో ఎంపీడీఓ కార్యాలయంలో జెండాను ఎగుర స్తున్న ఎంపీపీ రమాదేవి, ఎంపీడీఓ



వేంపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలలో ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు



ట్రిపుల్‌ఐటీలో జండావందనంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు



వల్లూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద జండాను ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య



ముద్దనూరులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది



సింహాద్రిపురంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అరుణ, తదితరులు



వేములలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు



జమ్మలమడుగులో విద్యార్థులకు మెడల్స్ వేస్తున్న ఆర్డీఓ



సీకేదిన్నెలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ కులాయిబాబు

బేడ (బుడ్గ) జంగంలను ఎస్సీలుగా గుర్తించాలి

కమలాపురం : భారత రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలు 59.09 నెంబరులో బేడ (బుడ్గ) జంగం ఎస్సీలని వారిని ఎస్సీలుగానే గుర్తించాలని ఏపీ రాష్ట్ర బేడ (బుడ్గ) జంగం అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కె.అప్పాయపల్లె క్రాస్ రోడ్డులో నివసించే పానేటి శివలింగం తండ్రి జమ్మిచెట్టి బేడ (బుడ్గ) జంగం వారని ఆయన అందులో పేర్కొన్నారు. ఆ కుటుంబం తెలంగాణ రాష్ట్రం నుంచి మైగ్రేషన్ అయి చాలా ఏళ్లుగా స్థానికంగానే నివసిస్తున్నారని తెలిపారు. వారికి రాజ్యాంగం ప్రకారం 1977 డిసెంబర్ 15వ తేదీన 838 జీఓ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న సంక్షేమ పథకాలు ఉద్యోగ నియామకాలకు హక్కు ఉందని, అధికారులు పరిశీలించి శివలింగం కుటుంబాన్ని ఎస్సీలుగా పరిగణించాలని ఆయన తెలిపారు.

పరామర్శ

పెండ్లిమర్రి : మండలంలోని కోరవాండ్లపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పెద్ద నాగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ఆదివారం పెద్ద నాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కొండూరు బీసీ కాలనీలో వైఎస్సార్‌సీపీ నాయకుడు నరసింహులు అనారోగ్య కారణంగా చికిత్స పొంది ఇంటి వద్ద విశాంత్రి పొందుతున్న ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, ఎంపీటీసీ వెంకటశివారెడ్డి, మాజీ ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, మండల బూత్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



పెద్దనాగిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధక్ష్యుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ఘనంగా వార్షికోత్సవం వేడుకలు

లింగాల : మండలంలోని వెలిదండ్ల గ్రామ సమీపంలోని లింగాల కుడి కాలువ ఒడ్డున వెలసిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ఆదివారం వెలిదండ్ల, దంతెలపల్లె గ్రామాలకు చెందిన అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు మూడవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న ఆంజనేయస్వామిని ఎంపీపీ రమాదేవి, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, సతీమణి ఉమాదేవిలతోపాటు కడప, అనంతపురం జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మండల వ్యవసాయాధికారికి ప్రశంసా పత్రం

పెండ్లిమర్రి : వ్యవసాయశాఖ తరఫున మండల రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు మండల వ్యవసాయాధికారి జి.పి.ఓబులేసుకు ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. అలాగే విద్యాశాఖ తరువున విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉత్తమ సేవలు అందించినందుకు పెండ్లిమర్రి ఎంఈఓ–2 గంగాధర్ నాయక్‌కు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.



కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుటున్న ఏఓ ఓబులేసు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఉలిమెల్ల రోడ్డులో ఉన్న శిల్పారామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీరాజా కళానిలయం ఆధ్వర్యంలో డ్యాన్స్ మాస్టర్ రాజా ఆధ్వర్యంలో చిన్నారులు వేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలన అధికారి సుధాకర్, ఫీల్డ్ సూపర్‌వైజర్ ఇస్మాయిల్ సిబ్బంది పాల్గొన్నారు.



దేశభక్తి నృత్యంలో చిన్నారులు



శాస్త్రీయ నృత్యంలో చిన్నారులు

ఉత్తమ సేవకు ప్రశంస

ఎర్రగుంట్ల : కడప నగరంలోని పేరేడ్ మైదానంలో ఎర్రగుంట్ల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అర్జున్ రెడ్డి కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా ఆదివారం ప్రసంశపత్రాన్ని అందుకున్నారు.



ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఆర్ఐ అర్జున్‌రెడ్డి

పుస్తకావిష్కరణ

కడప వైఎస్సార్ సర్కిల్: ఆప్ కి ఆవాజ్ ఆధ్వర్యంలో నగరంలోని అల్మాస్‌పేట్ సర్కిల్‌లో సయ్యద్‌నజీర్ అహ్మద్ రచించిన పుస్తకాన్ని కడప టూటౌన్ సీఐ నాగార్జున, తదితరులు ఆవిష్కరించారు. ఆప్ కీ ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ చాన్ భాష, నాయకులు అప్సర్ ఖాన్ నిజాముద్దీన్ డాక్టర్ నిజాముద్దీన్ డాక్టర్ అబిద్ సికిందర్ హుస్సేన్ ఎజాజ్ హర్షత్ పాల్గొన్నారు.

